తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం, 14.04.2024
పేజీలు : 08
Follow :







## రాష్ట్రానికి శ్రీపాదరావుకు ఎనలేని సేవలు

దివంగత మాజీ స్పీకర్‌కు ఘన నివాళి

దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయుకులు ఘనంగా నివాళులు అర్పించారు. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, ఆరెపల్లి మోహన్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద విగ్రహానికి నరేందర్‌రెడ్డి, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ లతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్, మాదాసు శ్రీనివాస్, షహిన్నా, ఎజ్రా, మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత తదితరులు పాల్గొన్నారు.

- కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):



## కడుపుకోత మిగిల్చారు

### చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు యువకుల మృతి

### నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లిలో ఘటన

నిజామాబాద్(జనంసాక్షి): పిల్లల ఈత సరదా ముగ్గురు తల్లులకు కడుపుకోత మిగిల్చింది. ముగ్గురూ ఏకైక సంతానం కావడం.. వారంతా చెరువులో మునిగి మృత్యువాత పడటంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్యాట్‌పల్లిలో శనివారం ఈ విషాదం చోటుచేసుకుంది. మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం..గ్రామానికి చెందిన తిరుపతి(19), మహేశ్(19), నరేశ్(18), సాయితేజ(19), వినోద్(18)లు గ్రామశివారులో ఉన్న చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లారు. లోపలికి దిగిన కొద్దిసేపటికే తిరుపతి, మహేశ్, నరేశ్‌లు మునిగిపోయారు. వినోద్ కూడా మునిగిపోతుండగా సాయితేజ అతడిని అతి కష్టమ్మీద కాపాడి ఒడ్డుకు చేర్చాడు. వెంటనే ఇరువురూ గ్రామంలోకి పరుగుపెట్టి విషయం స్థానికులకు చేరవేశారు.వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి ముగ్గురి మృతదేహాలను బయటకు తీశారు. మృతులు ముగ్గురూ వారి తల్లిదండ్రులకు ఏకైక సంతానం కావడంతో ఆయా కుటుంబాల్లో తీరని శోకం మిగిల్చింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుధీర్‌రావు తెలిపారు.



## చెలరేగిన మంటలు

మండలం అడవీ శ్రీరాంపూర్ అటవీ ప్రాంతంలో శనివారం మంటలు చెలరేగాయి మంటలు ఏ విధంగా చెలిరేగాయో సమాచారం లేదు. విషయం తెలుసుకున్న అటవీ శాఖ సెక్షన్ అధికారి నర్సయ్య తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మంటలను నియంత్రించారు ముత్తారం(జనంసాక్షి )

## ‘మత్తు’ వదిలిస్తున్నారు

- గంజాయి సరఫరాపై వేములవాడ పోలీసుల కొరడా
- దొంగచాటుగా అమ్ముతున్న ఐదుగురు యువకుల అరెస్టు
- పరారీలో ఉన్న మరికొందరు యువకులు
- 1కేజీ 900 గ్రా॥ గంజాయి స్వాధీనం
- కృషి చేసిన పోలీసులకి రివార్డులు అందజేత
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ నాగేంద్ర చారి





**వేములవాడ (జనంసాక్షి):** గంజాయి మత్తు దించుతున్న వేములవాడ పోలీసులు. సులువుగా డబ్బులు సంపాదించాలని మత్తుకు బానిసలుగా మారుతున్న యువత,బంగారం లాంటి భవిష్యత్‌ను చేతులారా నాశనం చేసుకుంటున్నారు అని డిఎస్పి నాగేంద్ర చారి అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి గంజాయిని తెచ్చి వేములవాడ పరిసర ప్రాంతాల్లో సేవిస్తూ, విక్రయిస్తూన్నారు. ఆ గంజాయిని ఐస్ క్రీమ్ బండ్లలో పెట్టి యువకులకు విక్రయిస్తున్నారనీ ఈ మత్తుకు అలవాటు పడిన యువకులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వేములవాడ పట్టణంలోని శాస్త్రి నగర్ కు చెందిన పరికిపండ్ల అన్వేష్, సుభాష్ నగర్ కు చెందిన మర్రిపల్లి సురేష్ అనే ఇద్దరు యువకులు శుక్రవారం సాయంత్రం నాగయ్య పల్లి గ్రామంలో రైతు వేదిక వెనుక నిషేధిత గంజాయిని అమ్ముతున్నారని పక్కా సమాచారం మేరకు ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లి చూడగా ఇద్దరి వద్ద ఉన్న ఒక కిలో 900 గ్రాములు గంజాయి సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరి తోపాటు వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో ఐస్ క్రీమ్ బండి నడిపే శ్యామ్ దివాకర్, కుమ్మరి మల్లికార్జున్, భాను లను శనివారం రోజున అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని, భూమేష్, సచిన్, సాయి తోపాటు మరికొంతమంది పరారీలో ఉన్నారని డిఎస్పి తెలిపారు.గంజాయి విక్రయిస్తున్న యువకులను మా పోలీస్ సిబ్బంది శాఖ చక్యంగా వ్యవహరించి పట్టుకున్నందుకు వారిని అభినందించి రివార్డ్ అందజేశారు.గంజాయి వాడకం పెరిగితే అనేక అనార్థాలకు దారి తీస్తుందనీగంజాయి విక్రయం, వినియోగం పైనా ప్రత్యేక దృష్టి పెట్టామనీగంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలనీ కోరారు. తెలపలని,తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.గంజాయి అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, అంజయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## కనీస మద్దతు ధర కల్పించాలి

తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం • రైతులను ఇబ్బంది పెట్టవద్దు

టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి • ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మల్కాపూర్, బద్దిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది, ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు, ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది, అన్ని సౌకర్యాలు కల్పించారా అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు

మిగతా 2లో..

# ఎన్నికల విధుల్లో అలక్ష్యం వద్దు

**తమిళనాడు సాధారణ ఎన్నికల డ్యూటీపై వెళుతున్న హెూంగార్డ్ అధికారులకు సీపీ దిశనిర్దేశం..**

**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ నుండి తమిళనాడు సాధారణ ఎన్నికలు 19-04-2024 రోజు సందర్భంగా డ్యూటీపై వెళ్తున్న 64 మంది హెూంగార్డ్ ఆఫీసర్స్‌కు ఎన్నికల ప్రవర్తన నియమావళి మరియు ఎన్నికల రోజున విధులు అందరు తప్పని సరిగా పాటించవలసిన నిబంధనలు గురించి దిశ నిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో విధులు నిర్వహించాలి, ఏలాంటి చెడు అలవాట్లు ఉన్న మనివేసుకోవాలని, అప్పగించిన విధులు నిబద్దతతో పూర్తి చేసి తెలంగాణ పోలీస్, రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలి సిబ్బంది కి సూచించారు. విలువైన ఆభరణాలు, వస్తువులు వెంట తీసుకువెళ్ళకూడదు అని సూచించారు. మీరు అక్కడ విధుల్లో ఉన్నప్పుడు ఇంటి వద్ద కాని కుటుంబ సభ్యలకు గాని ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే ఇక్కడ ఉన్న అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందిస్తారు మీకు కుటుంబలకు అండగా ఉంటాం అని సిబ్బంది కి సీపీ గారు భరోసా అందించారు. సముద్ర తీరం మరియు ఎండ తీవ్రత ఎక్కువ ఉండే ప్రదేశము కావున తప్పని సరిగా ఎల్లపుడు నీరు ఎక్కువగా తీసుకోవాలి అని సూచించారు. 3 జతల యూనిఫాం తీసుకెళ్లాలి. ముఖ్యమైన మెడిసిన్ తీసుకెళ్లండి. మీకు డ్యూటీ పాస్ పోర్ట్ ద్వారా ఇవ్వబడిన డ్యూటీ ప్రాంతనికి ముందు రోజే ఎన్నికల బూతు ఉన్న ప్రాంతానికి చేరుకొవాలి. ఆ ప్రాంతం వాతావరణాన్ని ముందుగానే గమనించి అసాంఘిక సంఘటనలు జరిగే సూచనలు ఉన్నచో అధికారులకు ముందుగానే తెలియజేయాలి. డ్యూటీ స్థలాన్ని అత్యవసరమైన పరిస్థితులో అయినా



సంబందించిన అధికారులకు చెప్పకుండా వదిలి వెళ్ళకూడదు. డ్యూటీకి నీట యూనిఫామ్ లో సరైన సమయంలో రిపోర్ట్ చేయాలి. అందరితో మర్యాదగా ప్రవర్తించాలి.మీ దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్, ఫైర్ స్టేషన్ లోని సీనియర్ ఆఫీసర్ల ఫోన్ నంబర్లు కలిగి ఉండాలి. స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఎక్కడ ఉన్నది తెలుసుకొని ఉండాలి వారితో సమాచార సంబంధాలను కలిగివుండాలి. బందోబస్త్ లోని ఒక విభాగం మొబైల్ పార్టీగా నిర్దేశించబడి ఉంటుంది, వారు తమకు ఇవ్వబడిన పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలి. డ్యూటీ కి వెళ్తున్న సిబ్బంది కి అత్యవసరమైన మెడిసన్ కిట్స్, మాస్కిటో నెట్స్, కాయిల్స్ అందచేయడం జరిగింది.

ఈ కార్యక్రమములో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సురేంద్ర ఆర్ఐ హెూంగార్డ్స్ మలేశం , ఆర్ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి

**వేములవాడ ఏప్రిల్ 13 (జనంసాక్షి)**

మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి వేడుకలు శనివారం రోజున వేములవాడ పట్టణంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ కార్యదర్శి భీమ్ రాజ్ కనకరాజ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాతసత్యలక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు రవి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన



**వేములవాడ(జనంసాక్షి):**వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ పద్మశాలి సంఘం వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నాటక కళామండలి ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పుప్పాల దేవయ్య, శ్రీనివాస్ చారి, వేములవాడ దుర్గయ్య చారి తెలిపారు. ఆది, సోమ రెండు రోజులపాటు రాత్రి గం,, 8:30 నిమిషాలకు ప్రదర్శన ప్రారంభం అవుతుందని, వీర బ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకం ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ప్రదర్శనకు విచ్చేసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## జీఎం శ్రీనివాస్..జీఎం ఎస్టేట 'కార్పొరేట్' వెంకటయ్య భేటీ..

**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**

సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం ఎస్టేట్ కార్పొరేట్ బండి వెంకటయ్య ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్‌తో జీడీకే.11వ గని భూగర్భ పనుల పురోగతి, జీడీకే కోల్‌మైన్స్ బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఉండటానికి సుందిళ్ళ ,ముస్త్యాల భూసేకరణకు సంబంధించిన విషయాలను సమీక్షించారు.ఈ సందర్భంగా కోర్టు కేసులకు సంబంధించిన లోక్ అదాలత్‌కు సంబంధించిన సెటిల్మెంటు గురించి రైతులు, లాయర్లతో కార్పొరేట్ కమిటి అద్వర్యంలో బండి వెంకటయ్య జీఎం, ఎస్టేట్ జీఎం చర్చించారు.ఆలాగే ఆర్‌జీ-1 జీఎం ఆఫీసుకు వచ్చిన సందర్భంగా బండి వెంకటయ్య జీఎం, ఎస్టేట్ జీఎంకి ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ యస్.ఓ.టు జీఎం రాంమోహన్, వివిధ విభాగల అధికారులు పూలబోకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ కార్పొరేట్ శ్రీనివాస్, సీనియర్ ఆర్‌జీ-1 ఎస్టేట్స్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, (డీజీఎం) పర్సనల్ లా హైద్రాబాద్ ప్రదీఫ్, ఆడిట్ డిజియం రాజం, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మిభాయి, ఆర్‌జీ-2 సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ డి.సునీత, ఎస్టేట్ అధికారి సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## దళిత జనోద్దరణకు రామానుజుల శ్రీకారం

**హైదరాబాద్(జనంసాక్షి):**ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్దరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు.

## కనీస మద్దతు ధర కల్పించాలి

పెట్టవద్దని కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన తగిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మల్కాపూర్ లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఆర్ఐ అరుణ్, పలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని'లో శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు..

**- చిత్రపటానికి పూలమాల వేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్..**

**- ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన శ్రీపాదరావు:రాజ్‌ఠాకూర్..**



**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**

స్థానిక ప్రధాన చౌరస్తా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద దివంగత నాయకులు, మాజీ శాసనసభాధిపతి, క్రీస్తుశేషులు స్వర్గీయ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి గౌరవ వందనం సమర్పించారు .ప్రజల హృదయాల్లో సేవకుడిగా,నాయకుడిగా, కర్తకుడిగా, కార్షకుడిగా చెరగని ముద్ర వేసిన అజాతశత్రువు శ్రీపాదరావు. ప్రజల్లో ఒక్కడిగా ప్రజల హృదయాల్లో దేవుడిగా మిగిలిన ఏకైక నాయకుడు శ్రీపాదరావు.ఆదర్శవంతమైన జీవితాన్ని ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన మహెూన్నతమైన వ్యక్తిత్వం కేవలం ఆయన సొంతం అని శ్రీపాదరావు ఆశయాలను నేటి భవిష్యత్ తరాలకు, వారి రాజకీయ వారసులైన ప్రస్తుత ఐటి, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రజాసేవకై నిరంతరం కృషి చేస్తూ, అలాగే రామగుండం నియోజకవర్గంలో వారిని ఆదర్శంగా తీసుకొని రామగుండం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది.అనంతరం శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్దపెల్లి పార్లమెంటు అభ్యర్థి, 'కాకా' వారసులు గడ్డం వంశీకృష్ణతో పాటు పాల్గొని పలువురికి అన్నదాన వితరణ చేపట్టినారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాగూర్, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధ్యక్షులు, ప్రముఖ నాయకులతో పాటు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా..!

**కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ**

మంథని, (జనంసాక్షి ) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ గా తనను గెలిపిస్తే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని లో నిర్వహించిన మంథని నియోజక వర్గస్థాయి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల సహకారంతో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు సాగుతామని అన్నారు. నిరుద్యోగ యువత యువతకు ఉపాధి కల్పించడం కోసం పరిశ్రమలు తీసుకువస్తామని, పెద్ద ఎత్తున ఉన్న మహిళలకు సైతం ఉపాధి కల్పించేలా ప్రణాళికాలు రూపకల్పన చేసి ముందుకు సాగుతామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వంశీకృష్ణ కోరారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత మున్సిపల్

## చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, 13(జనం సాక్షి) :** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13,14వ వార్డు(పూసల )ల లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ కాలనీలు శుభ్రంగా ఉంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని ప్రతి ఒక్కరూ విధిగా తడి పొడి చెత్తను వేరుచేసి మునిసిపల్ వాహనం తో వచ్చిన సిబ్బందికి అందించాలని మురుగు కాలువలలో చెత్త చెదారం వేయవద్దని ప్లాస్టిక్ ,గాజు సీసాలు ఇతరత్రా నిలువ చేసి సిబ్బందికి అందించాలని కవర్లు ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలని వాటి ద్వారా అనేక రుగ్మతలు ఎదురవుతాయని అన్నారు.కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకుంటే తద్వారా మున్సిపల్ పూర్తిగా స్వచ్ఛ మున్సిపల్ గా మారుతుందని రోడ్ల పై ఇంటి చుట్టుపక్కల ఎలాంటి పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఈగలు దరిచేరకుండా పరిశుభ్రంగా గృహాలు ఉంటాయని అన్నారు విధిగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ ను స్వచ్ఛ మున్సిపల్ గా మార్చేందుకు సహకరించాలని కోరారు అనంతరం పూసాలలో బొడ్రాయి కోసం చేస్తున్న పనులను పర్యవేక్షించారు మున్సిపల్ మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి ట్యాంకు వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు వాటర్ ట్యాంక్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ తోపాటు కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.

# స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, 13(జనం సాక్షి) :** పట్టణంలోని నెహ్రూ చౌరస్తా వద్ద మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 25వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి స్వర్గీయ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన దుదిల్ల శ్రీపాద రావు మన మధ్యలో లేకపోవడం భాదకరమని, ఆయన అడుగుజాడల్లో ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి శ్రీపాద రావు కి విడదీయలేని అనుబంధం ఉందని, వారిని గుర్తు చేసుకుంటూ ఈరోజు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంతటి అన్నయ్య గౌడ్, మినిపల ప్రకాష్ రావు, అబ్బయ్యగౌడ్, చిలుక సతీష్, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, కళ్లేపల్లి జానీ న్యాతరిశ్యాం, రఫిక్, దున్నపోతుల రాజయ్య, కిషోర్, రవి,దాసరి రమేష్, మేకల పోచాలు, పన్నాల రాములు, రాజలిం గమ్ తిరుపతి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని డిగ్రీ విద్యార్థినీ అర్షియా మృతికి కారణమైన వారిని కటినంగా శిక్షించాలి



**సుల్తానాబాద్, 13(జనం సాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల తీవ్రంగా ఉద్యమిస్తామని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ సదానందం డిమాండ్ చేశారు.

గోదావరిఖని హనుమాన్ నగర్ కు చెందిన డిగ్రీ విద్యార్థినీ అర్షియా పట్టణ శివారులోని గోదావరి బ్రిడ్జి పై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చాలా దారుణం.ఇలాంటి ఘటనలే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కాలేజీలు,స్కూల్ లో జరుగుతున్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకుండా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎం చర్యలు తీసుకుంటుందో ఈ ప్రభుత్వం స్పష్టంగా తెలపాలని ధర్మ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ సదానందం డిమాండ్ చేశారు. ఈ విద్యార్థినీ మృతిపట్ల ప్రభుత్వమే బాధ్యత వహించాలి లేకపోతే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తూ ధర్నాలు చేస్తామని, విద్యార్థినీ మృతికి కారణమైన ప్రతి ఒక్కరినీ చట్టం ప్రకా రం శిక్షించి,వారి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థులు వినయ్,ప్రభాస్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అరుణ్ తార ఊరూరా ప్రచారం



**బిచ్కుంద ఏప్రిల్ (జనంసాక్షి)** మాజీ ఎమ్మెల్యే అరుణ తార పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బిచ్కుంద మండలంలోని చిన్న దేవాడ, చిన్న దడ్గి, పెద్ద దడ్గి మరియు మాన్యాపూర్ తదితర గ్రామాలలో గడప గడప ప్రచారం బిజెపి మండల అధ్యక్షుడు మల్లికార్జున్ దేశాయ్ ఆద్వర్యంలో నిర్వహించారు. కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అరుణాతారతో పాటు మండల ప్రధాన కార్యదర్శులు జాదవ్ పండరి నాయక్, పాండ్రే గణేష్ పటేల్, మండల ఉపాధ్యక్షుడు సహదేవ్, నవీన్ రెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ



**సుల్తానాబాద్, 13(జనం సాక్షి) :** యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ లను ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు తుమ్మ నిశాంత్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో నిశాంత్ మాట్లాడుతూ తుమ్మ రాజ్ కుమార్ చేస్తున్న సేవలకు అనుగుణంగా తన పుట్టినరోజును పురస్కరించుకొని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రమాకాంత్ ,శెట్టి శ్రీనివాస్,దేశెట్టి రమేష్,ఆరేపల్లి మనీ,కుర్మా ధీరజ్,అభి తదితరులు ఉన్నారు.

# ఇసుక క్వారీ రద్దు చేయాల్సిందే

## సిపిఐ జిల్లా నాయకులు తాండ్ర సదానందం



**సుల్తానాబాద్, 13(జనం సాక్షి):** మండలంలోని గట్టపల్లి మానేరు వాగు ఇసుక క్వారీని వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా నాయకులు తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. శనివారం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గట్టుపల్లి మానేరు ముందు చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ ఇసుక క్వారీలతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని ప్రజలకు కనీసం త్రాగు నీరు కూడా దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారికి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్, మాజీ సర్పంచ్ కోడి కనకయ్య, రాజమౌళి, గుర్రం శ్రీనివాస్ గౌడ్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ ఖర్చులకు నిరుపేద యువతికి ఆర్థిక సహాయం



**రుద్రంగి ఏప్రిల్ 13 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రానికి చెందిన 2000 2001 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితేతల్లి దండ్రులను కోల్పోయి నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లా ప్రమిలకు వివాహ ఖర్చుల నిమత్తం 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద యువతి వివాహ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు అందించిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడప వేణు కుమార్, అల్లూరి గంగారెడ్డి, పడాల పవన్, ఎల్లా గంగాధర్, కాదాసు మహేందర్, తర్రే శ్రీనివాస్, మరిగడ్డ నరేష్, బైరెడ్డి నరేష్, మ్యాకల రాజేందర్ ,ఏలేశ్వరం అనిల్, కాదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు వర్ధంతి



**ముస్తాబాద్ ఏప్రిల్ 13 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి వర్ధంతి ని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు , ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెలి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి ,బీసీ సెల్ మండలాధ్యక్షులు శీల ప్రశాంత్,సీనియర్ నాయకులు ఉచ్చుడి బాల్రెడ్డి, వెలుముల రాం రెడ్డి, అన్నం శ్రీధర్ మద్దికుంట సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిద్దాం



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం కాలని తెలంగాణ చౌరస్తాలో జరిగిన శ్రీపాద 24వ వర్దంతి సభలో వారు పాల్గొని ముందుగా కాంగ్రెస్, దాని అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన శ్రీపాదరావు మన మధ్యలో లేకపోవడం బాధకరమన్నారు. మారుమూల ప్రాంతంలో మంథని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత శ్రీపాద రావుదేనని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, బీ.శంకర్ నాయక్, ఎస్. శంకర్, జీ. రాజేశ్, ఎస్కే. అక్బర్ అలీ, దేవనపల్లి చక్రపాణి, సీహెచ్. సదానందం జే. దామోదర్, మల్లికార్జున్. రేషవేని కేశవులు. వై. తిరుపతి. మర్కా రాజు, అనుమ రాములు, మాల్లారెడ్డి తిరుపతి రెడ్డి, బండారి తిరుపతి, మసూక్రబ్బానీ, మేరుగు రాజేశం మార్కండేయ, నాచగోని దశరథమ్‌గౌడ్, సారయ్య నాయక్, మోతుకు అవినాశ్, ఎం.డి. అన్వర్ కండే రవి. బండారి సునీత. అనిత, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**మల్లాపూర్ ఏప్రిల్13(జనంసాక్షి)**మండలం చిట్టాపూర్ గ్రామంలో శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో 47 వార్షికోత్సవము సంధర్భముగా శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం నుండి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం నగర సంకీర్తన, మూల విరాట్ కి రుద్రాభిషేకము, స్వస్తి పుణ్యాహ వాచనము స్థాపిత మండపారాధనలు, శ్రీ శివ పార్వతుల కళ్యాణ%శీ%, మహా మంగళ హారతి, పూర్ణహూతి కార్యక్రమాలు నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు, కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్, సీనియర్ నాయకులు సాంబరి ప్రభాకర్, గుంటుక విష్ణు, ద్యావనపల్లి రాజారామ్, అయ్యోరి దశరథం, చాట్ల గణేష్, ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చేన్న నర్సయ్య, అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్, ఉపధ్యక్షులు అరిసెల్ల మనోహర్, కార్యదర్శి దువ్వ నవీన్, ఆలయ అధ్యక్షుడు అడేపు రాజేష్, పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జన హృదయ నేత శ్రీపాద రావు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



**ముత్తారం( జనంసాక్షి )**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న జన హృదయ నేత మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్యులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల శాఖ అధ్వర్యంలో మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతిని శనివారం నిర్వహించారు. కేశనపల్లి వద్ద గల బిశ్రీపాదబి రావు విగ్రహానికి వారు పూలమాలలు వేసినివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ స్పీకర్ శ్రీపాద రావు మంథనితోపాటు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, బడుగు, బలహీన వర్గాల కోసం పని చేశారని అన్నారు. శ్రీపాద రావు ఆశయ సాధనను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని పిలుపనిచ్చారు. అనంతరం మంథనిలో జరిగిన వర్ధంతి కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొలినేని బుచ్చం
కావు, కొండల్ రెడ్డి, లక్కం ప్రభాకర్, తాటిపాముల శంకర్, బాలసాని రాజకుమార్, అనుమరామస్వామి, ఆకోబు అశోక్ తదితరులున్నారు.

# జూపాక, చెల్పూర్ గ్రామాలలో ప్రత్యేక బలగాల కవాతు




**హుజూరాబాద్, ఏప్రిల్ 13 ( జనం సాక్షి) :**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం మండలంలోని చెల్పూర్, జూపాక గ్రామాలలో ప్రత్యేక బలగాలు కవాతు నిర్వహించాయి. పట్టణ సీఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలు ఆయా గ్రామాలలోని వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలంతా నిబంధనలను పాటించాలని సూచించారు. అభ్యంతరకమైన మెసెజ్ లు షేర్ చేయకూడదని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవైన సమావేశాలు ఉంటే ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని, శాంతి యుత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణకు సహకరించాలని కోరారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ ఆఫీసర్స్, జవాన్ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవగ్రహ విగ్రహ యంత్ర ప్రతిష్టాపన



**ముస్తాబాద్ ఏప్రిల్ 13 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో పల్లె మీద శ్రీ వీరాంజనేయ దేవాలయంలో, శ్రీ లక్ష్మి వరసిద్ధి గణపతి సహిత ఆదిత్య ది ,నవగ్రహ విగ్ర హ యంత్ర ప్రతిష్టాపన నిర్వహించారు, మంటప పూజ, హెూమం నిర్వహించారు, గర్త న్య సం, ప్రాణ ప్రతిష్ట యంత్ర ప్రతిష్ట విద్యా స్థాపనం, బలిహరణం, పూర్ణవహుతి, కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచులు, తన్నీరు గౌతమ్ రావు, దావత్ పాండరి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, గోదా అంజిబాబు,వరి లక్ష్మణ్, వరి ప్రతాప ఒడ్డి, పారి పెల్లి శ్రీనివాస్, గీస శంకర్, గోదా శ్రీనివాస్, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాతలు పిచర అశోక్ రావు, రామ్మోహన్ రావు, విశాల్ రావు, వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థగా అన్నదానం నిర్వహించారు పండితులు పాల్గొన్నారు

# నిరుపేద యువతి వివాహానికి కూలర్ వితరణ



**రుద్రంగి ఏప్రిల్ 13 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద యువతీ ఎల్ల ప్రమీల వివాహానికి తోడుగా రుద్రంగి జెడ్పిటిసి గట్ల వీరయ్య కూలర్ వితరణ చేశారు .అలాగే ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ ఎలక్ట్రికల్ వస్తువుల ను వితరణ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద యువతి ఎల్ల ప్రమీల వివాహానికి తమవంతుగా చిరు సహాయం చేసినట్టు అలాగే గ్రామంలోని దాతలు ఎవరైనా మీకు తోచిన సహాయం చేసి అండగా నిలవాలని వారు కోరారు.

# శ్రీపాదరావు సేవలు చిరస్మణీయం



**కమాన్ పూర్, (జనంసాక్షి ) :** ప్రజల హృదయాల్లో చిరస్థా యిగా నిలిచిన మహానీయుడు స్వర్గీయ, మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దుల్ల శ్రీపాదరావు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, సింగిల్ విండో చైర్మన్ ఇను గంటి భాస్కరరావు, మం డల కన్వీనర్ ఎస్ఎస్ అన్వర్ తదితర నాయకులు అన్నారు. శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ పాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు మండల కాంగ్రెస్ నాయకులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల మోహన్, రంగు సత్యనారాయణ గౌడ్, శివ శంకర్, బొంపల్లి రాజయ్య, సాగి శ్రీధర్ రావు, భద్రపు శంకర్, చొప్పరి శేఖర్, ఆకుల ఓదెలు, కటకం రవి, మల్యాల తిరుపతి ,కుక్క రవి, రఫిక్, ఇక్బాల్, పెంద్యాల రాజు, లల్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్గిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఆర్డీవో




**బోధన్, ఏప్రిల్ 13 ( జనంసాక్షి ) :** అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ను శనివారం బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ మేరకు ఈనెల 14 తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ వారోత్సవాలలో అగ్ని ప్రమాదం నుండి సంభవించే నష్టాలు వాటి నివారణ గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందని అగ్నిమాపక అధికారి గంగాదాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



**రామగిరి, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతి పరిధిలోని రాజాపూర్‌లో శ్రీభక్త ఆంజనేయస్వామి సహిత శివపంచాయతన సహిత నవగ్రహ సుబ్రహ్మన్యేయేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఈరోజు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో సుంకు రాంచం దర్, బండి రోహిత్, సముద్రాల రాజేందర్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ముకుంద రాజన్నస్వామితో పాటు దేవాలయ ప్రతిష్ట కమిటీ భక్తజన బృందం, బోనాల మల్లయ్య, కొట్టె పెద్ద సత్యం, చిన్న సత్యం, గడ్డి రమేష్, చెన్నోజు చంద్రశేఖర్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, ఆంజనేయ భక్తులు మరియు పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణి



**రామగుండం, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**అంతర్గం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన. సామాజిక కార్యకర్త నిమ్మరాజుల రవి శనివారం గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణిచేశారు. ఈసందర్బంగా కూలీలకు ఎదురయ్యే సమస్యలు తెలుసు కున్నానని. ఎంపీడిఓ దృష్టికి తీసుకుపోయి ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరిస్తానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రజిని. కాసర్ల రాజేందర్. గుర్రం రావుజాలింగు. బంధారపు సాయి. ఆడెపు శ్రావణ్. తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు 25వ వర్ధంతిని పురస్కరించుకొని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి, కేశోరం కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య అధ్యక్షతన శ్రీపాద రావు ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు వెసవి కాలం దృష్ట వారి దాహార్తిని తీర్చడానికి మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలొ బసంత్ నగర్ ఎంపీటీసీ పాత రవీందర్, మాజీ సర్పంచ్ మల్లెథుల శ్రీనివాస్, పాలకుర్తి మాజీ సర్పంచ్ రావుల నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి హరికల సతీష్, వేల్పుల రాజ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్, కొమురెల్లి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తలారి శంకర్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో

## 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం

**ఎడపల్లి, ఏప్రిల్ 13 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం ఎడిపల్లి హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా 108 సార్లు సామూహిక పారాయణం నిర్వహించారు. మండల కేంద్రంలోని దాస్ హనుమాన్ వద్ద శనివారం నిర్వహించిన 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణంలో భాగంగా లింగేశ్వర గుట్ట వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ బాలయోగి కృష్ణ మహారాజ్ హాజరై హనుమాన్ దీక్ష స్వాములతో పాటు గ్రామస్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో విలువలు లేకుండా ప్రజలు జీవిస్తున్నారని తల్లిదండ్రులు గురువులు వంటి వాళ్లను గౌరవించినపుడే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక చింతన సమయంతో పాటు హనుమాన్ మాల ధారణ వితరణ తర్వాత కూడా ప్రతి ఒక్కరూ మంచి మనసుతో మెలగడంతో పాటు దురలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. హనుమాన్ చాలీసాలోనే హనుమంతుని చరిత్ర దాగి ఉందని అయితే హనుమాన్ స్వాములు ఎంతో భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షను కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. హిందూ ధర్మ వ్యాప్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిట్ల కృష్ణ



మహరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రవిరాజు, ఎడపల్లి దాస్ హనుమాన్ దీక్ష స్వాములు రత్నాకర్ రెడ్డి, కృష్ణ, రాజేందర్, మల్లెపూల సుదర్శన్, భాస్కర్, కులకర్ణి సంజీవ్, బబ్లు గౌడ్, వినాయక రాజు, రాహుల్, బండ శివ, బంజ శివ, సాయినాథ్, మల్లెపూల శంకర్, జూనియర్ మాస్, అక్షర, సాయితో పాటు మండలంలోని హనుమాన్ దీక్ష సాములు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కనపర్తి గ్రామంలో ఘనంగా ప్రారంభమైన గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు

**వీణవంక, ఏప్రిల్ 13 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో శనివారం ఘనంగా భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా గణపతి పూజ. నవగ్రహ పూజ కలశంపూజ . హెూమాది పూజా కార్యక్రమాలు వేద పండితులు గూడ జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో గ్రామ సంకల్పం చెప్తూ గ్రామ సుభిక్షం కొరకు. గ్రామ దేవతల ఆశీర్వాదం ఉండాలని కోరుతూ. గ్రామ ప్రజలతో సంకల్పం చెప్పిస్తూ గ్రామానికి రక్షణగా. గ్రామ దేవతల అనుగ్రహం ఉండాలని కోరుతూ గ్రామంలో గ్రామదేవతల ప్రతిష్టాపన మహా యజ్ఞంగా చేపట్టాలని, గ్రామ



ప్రజలను కోరడం జరిగింది. ఈ ప్రతిష్టాపన మహో త్సవంలో పండితులు సుబ్రహ్మణ్య శర్మ. సతీష్ కుమార్ శర్మ. ఆలయ పూజారులు గ్రామ కుల పెద్దలు మహిళలు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రధానం




**చిన్నతండ్రపాడు గ్రామంఏప్రిల్ 13 (జనం సాక్షి)**శ్రీ సత్యమాంబ కళ్యాణ మహోత్సవ సందర్భంగా చిన్నతండ్రపాడు గ్రామంలో నిర్వహిం చినటువంటి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన వారికి ఈరోజు శ్రీ రామాలయం-చిన్న తాండ్రపాడు యందు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందిమొదటి విజేతసాగర్ టీం ఎల్కూర్ ??20,000/- ధాత: మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారురెండవ విజేతఎస్సీ కాలనీ ప్రిన్స్ టీం ఎల్కూర్ ??10,000/- దాత:కీఎఎ శేఎటి.ె స.కరణం జయంతి బాబురావు గారి జ్ఞాపకార్థం వారి కుమారులు టి.కె. కిషోర్ కుమార్ గారు ఈ బహుమతుల ప్రధాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ మహేష్ నాయుడు, గాలి రెడ్డి హను మంతు నాయుడు, చాకలి బుడ్డన్న,బుడ్డ మద్దిలేటి, కురువ శేఖర్, వడ్డే వెంక టన్న, కుక్కల రా ముడు,బోయ లక్ష్మన్న, చాకలి కృ ష్ణ, వెంకట్ నాయుడు, కుంటి భాస్కర్ మరియు దస్తగిరి పాల్గొన్నారు

## న్యూ సత్య మాంబ కబడ్డీ ఫస్ట్ ప్రైజ్ 15016



# శ్రీపాదరావు కు నివాళులు అర్పించిన శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్, అజాత శత్రువు స్వర్గీయ శ్రీ పాద రావు 25వ వర్ధంతి సందర్భంగా శనివారం శ్రీపాద రావు విగ్రహానికి శ్రీపాదరావు తనయుడు, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుదిల్ల శ్రీను బాబు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.